నో కాంప్రమైజ్..

- కూల్చివేతలపై వెనక్కి తగ్గేది లేదు
- హైదరాబాద్ వరకే హైడ్రా పరిమితం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

05

హైదరాబాద్ చేరుకున్న కవిత

- గత రాత్రి తీహార్ జైలు నుంచి విడుదల
- ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు..
- ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

02

www.aksharadarbar.com

బుధవారం 28, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :175 | పేజీలు : 05 | వెల : 05

గోదాముల్లో గోల్‌మాల్!

పౌరసరఫరాల శాఖలో కొందరు అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు చీడ పురుగుల్లా మారుతున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. తమ సిబ్బందితో కలిసి అందినకాడికి దండుకుంటున్నారు. పలు రకాల అక్రమాల ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని పర్సంటేజీ లెక్కన పంచుకుంటున్నారు. ప్రధానంగా పౌరసరఫరాల సంస్థలో మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్స్ గోదాములు వద్ద కరప్షన్ కు కేరాఫ్‌గా మారాయి. ఈ గోదాముల వద్ద ఇంఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు కొందరు తమ గోదాం పరిధిలోని రేషన్ డీలర్లకు నెలనెలా ఇచ్చే పీడీఎస్ రైస్ నుంచి క్వింటాల్‌కు సుమారు మూడు కిలోల వరకు కోత పెడుతున్నట్లు తెలిసింది. తూకం వేయకుండా లారీ టు లారీ అన్ లోడ్ పద్ధతిన ఒత్తిళ్ళ నడుమ రేషన్ డీలర్ల నుంచి బియ్యం నొక్కేస్తూ తద్వారా మిగిలిన పీడీఎస్ రైస్ ను మార్కెట్ కు తరలించి క్యాష్ చేసుకుంటున్నారు. అంతేకాదు పీడీఎస్ రైస్ లో సన్నబియ్యానికి క్వింటాల్ కు రూ.400 చొప్పున రేషన్ డీలర్ల నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. హమాలీ చార్జీల రూపంలో కూడా నెల నెల కొంత డబ్బు వెనకేసుకుంటున్నట్లు సమాచారం. ఇలా ప్రతి నెల ఆయా గోదాం ఇన్చార్జి రూ.లక్షలు ఆర్జిస్తున్నట్లు తెలిసింది. జిల్లా స్థాయిలోని కొందరు అధికారుల హెల్ప్ ఉండటంవల్ల ఎంఎల్ఎస్ గోదాముల వద్ద ఇంఛార్జిల అక్రమ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతుంది. అందరు కలిసి చివరకు రేషన్ కార్డుదారులకు పీడీఎస్ రైస్ తగ్గించి ఇస్తూ అదనపు ఆమ్ దాన్ కూడబెట్టుకోవటంలో పోటీపడుతున్నారు. ఈక్రమంలోనే హన్మకొండలోని ఎంఎల్ఎస్ గోదాంలో అధికారుల అక్రమాల దందా చిట్టా 'అక్షరదర్బార్' చేతికి చిక్కింది. గోదాంలోని అధికారుల లీలలపై రేపటి నుంచి వరుస కథనాలు..

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

03

మరిన్ని కథనాలు రేపటి సంచికలో

02

- ఎంఎల్ఎస్ పాయింట్స్ వద్ద అక్రమ దందా
- తూకం వేయకుండానే రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ అందజేత
- డీలర్ల నుంచి క్వింటాల్‌కు మూడు కిలోల బియ్యం నొక్కేస్తున్న వైనం
- ఒత్తిళ్లతో తంబ్ వేసి సరే అంటున్న రేషన్ డీలర్లు
- లారీ టు లారీ పద్దతిన డీలర్ల వాహనాల్లోకి పీడీఎస్ రైస్
- సన్న బియ్యం ఇచ్చినందుకు డీలర్ల నుంచి అదనంగా వసూళ్లు
- జిల్లాస్థాయి అధికారుల హెల్ప్... పర్సంటేజీ లెక్కన పంపకాలు
- ఒక్క హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాం వద్దే నెలనెలా రూ.20 లక్షలే అక్రమార్జన
- 'అక్షర దర్బార్' చేతికి ఎంఎల్ఎస్ గోదాముల ఇన్చార్జిల అక్రమాల చిట్టా

పౌర సరఫరాల సంస్థలో ప్రజా పంపిణీ వ్యవస్థకు అవినీతి చీడ

తీరు మార్చుకోండి.. లేదంటే చర్యలు తప్పవు

- బాలాజీ హాస్పిటల్ ను తనిఖీ చేసిన కలెక్టర్
- ప్రైవేట్ హాస్పిటళ్ల తీరుపై 'అక్షర దర్బార్'లో వచ్చిన కథనంపై స్పందన
- కాటారం ప్రైవేట్ హాస్పిటళ్లను హడలెత్తించిన రాహుల్ శర్మ

అక్షర దర్బార్ ఎఫెక్ట్

ఇటీవల కొన్ని రోజులుగా కాటారం సబ్ డివిజన్ పరిధిలో ప్రైవేట్ హాస్పిటళ్లు రోగులపై వ్యవహరిస్తున్న తీరుపై 'అక్షర దర్బార్' లో వరుస కథనాలు వెలువడగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనదైన శైలిలో స్పందించారు. ఐదు మండలాలకు సబ్ డివిజన్ కేంద్రంగా ఉన్న కాటారం మండల కేంద్రంలో అర్హత లేని వ్యక్తులు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వాస్తవ పరిస్థితులను అద్దం పట్టేలా 'అక్షర దర్బార్' తన కథనంతో వెలుగులోకి తీసుకొచ్చింది. స్పందించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్య ఆరోగ్య శాఖ వైద్య విధాన పాలన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారి చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం కాటారం మండలకేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటళ్లను తనిఖీ చేసి హడలెత్తించిన తీరు హాట్ టాపిక్ గా మారింది. – అక్షర దర్బార్, కాటారం

02



హే బాలాజీ !

అక్షర దర్బార్ కథనం

ఓరుగల్లు మరింత అభివృద్ధి చెందాలి

05

- జిల్లా పర్యటన తనకెంతో సంతోషం కలిగించింది
- తెలంగాణ ప్రభుత్వ పథకాలు భేష్..
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమావేశం

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

గోదాముల్లో గోల్ మాల్!

- పౌర సరఫరాల సంస్థలో ప్రజా పంపిణీ వ్యవస్థకు అవినీతి చీడ
- ఎంఎల్ఎస్ పాయింట్స్ వద్ద అక్రమ దందా
- తూకం వేయకుండానే రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ అందజేత
- డీలర్ల నుంచి క్వింటాల్ కు మూడు కిలోల బియ్యం నొక్కేస్తున్న వైనం
- ఒత్తిళ్లతో తంబ్ వేసి సరే అంటున్న రేషన్ డీలర్లు
- లారీ టు లారీ పద్ధతిన డీలర్ల వాహనాల్లోకి పీడీఎస్ రైస్
- సన్న బియ్యం ఇచ్చినందుకు డీలర్ల నుంచి అదనంగా వసూళ్లు
- జిల్లాస్థాయి అధికారుల హెల్ప్... పర్సంటేజీ లెక్కన పంపకాలు
- ఒక్క హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాం వద్దే నెలనెలా రూ.20 లక్షల అక్రమార్జన
- 'అక్షర దర్బార్' చేతికి ఎంఎల్ఎస్ గోదాముల ఇన్చార్జిల అక్రమాల చిట్టా

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : పౌరసరఫరాల శాఖలో కొందరు అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు చీడ పురుగుల్లా మారుతున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. తమ సిబ్బందితో కలిసి అందినకాడికి దండుకుంటున్నారు. పలు రకాల అక్రమాల ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని పర్సంటేజీ లెక్కన పంచుకుంటున్నారు. ప్రధానంగా పౌరసరఫరాల సంస్థలో మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్స్ గోదాములు వద్ద కరప్షన్ కు కేరాఫ్‌గా మారాయి. ఈ గోదాముల వద్ద ఇంఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు కొందరు తమ గోదాం పరిధిలోని రేషన్ డీలర్లకు నెలనెలా ఇచ్చే పీడీఎస్ రైస్ నుంచి క్వింటాల్‌కు సుమారు మూడు కిలోల వరకు కోత పెడుతున్నట్లు తెలిసింది. తూకం వేయకుండా లారీ టు లారీ అన్ లోడ్ పద్ధతిన ఒత్తిళ్ళ నడుమ రేషన్ డీలర్ల నుంచి బియ్యం నొక్కేస్తూ తద్వారా మిగిలిన పీడీఎస్ రైస్ ను మార్కెట్ కు తరలించి క్యాష్ చేసుకుంటున్నారు. అంతేకాదు పీడీఎస్ రైస్ లో సన్నబియ్యానికి క్వింటాల్ కు రూ.400 చొప్పున రేషన్ డీలర్ల నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. హమాలీ చార్జీల రూపంలో కూడా నెల నెల కొంత డబ్బు వెనకేసుకుంటున్నట్లు సమాచారం. ఇలా ప్రతి నెల ఆయా గోదాం ఇన్చార్జి రూ.లక్షలు ఆర్జిస్తున్నట్లు తెలిసింది. జిల్లా స్థాయిలోని కొందరు అధికారుల హెల్ప్ ఉండటంవల్ల ఎంఎల్ఎస్ గోదాముల వద్ద ఇంఛార్జిల అక్రమ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతుంది. అందరు కలిసి చివరకు రేషన్ కార్డుదారులకు పీడీఎస్ రైస్ తగ్గించి ఇస్తూ అదనపు ఆమ్ దాన్ కూడబెట్టుకోవటంలో పోటీపడుతున్నారు. ఈక్రమంలోనే హన్మకొండలోని ఎంఎల్ఎస్ గోదాంలో అధికారుల అక్రమాల దందా చిట్టా 'అక్షరదర్బార్' చేతికి చిక్కింది. గోదాంలోని అధికారుల లీలలపై రేపటి నుంచి వరుస కథనాలు..

హైదరాబాద్ చేరుకున్న కవిత

- గత రాత్రి తీహార్ జైలు నుంచి విడుదల
- ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు..
- ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్‌పై తీహార్ జైలు నుంచి మంగళవారం రాత్రి విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కవిత వెంట ఆమె భర్త అనిల్, సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, జోగినపల్లి సంతోష్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు ఉన్నారు. దాదాపు ఐదున్నర నెలల తర్వాత కవిత హైదరాబాద్ లో అడుగుపెట్టడంతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది.

ఎలక్ట్రిక్ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు: ఇటీవల నూతనంగా మార్కెట్ లోకి వచ్చిన ఎలక్ట్రిక్ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఎడీఎంఎస్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ షోరూంను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, డిస్ట్రిబ్యూటర్లు ఎ.ప్రేమేందర్ రెడ్డి, పి.వెంకన్న, సందీప్, సలుగు రేణుక, డైరెక్టర్ కొమ్మనబోయిన మౌనిక, మున్సిపల్ కౌన్సిలర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకట నారాయణ గౌడ్, నరేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, అచ్చిరెడ్డి, ధరావత్ సోమన్న, కిషన్ యాదవ్, వెంకట్ రెడ్డి, బాలకృష్ణ, ముద్దసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తీరు మార్చుకోండి ... లేదంటే చర్యలు తప్పవు..

- బాలాజీ హాస్పిటల్ ను తనిఖీ చేసిన కలెక్టర్
- ప్రైవేట్ హాస్పిటళ్ల తీరుపై 'అక్షర దర్బార్'లో వచ్చిన కథనంపై స్పందించిన కలెక్టర్
- కాటారంలో ప్రైవేట్ హాస్పిటళ్లను హడలెత్తించిన రాహుల్ శర్మ

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

అక్షర దర్బార్, కాటారం: ఇటీవల కొన్ని రోజులుగా కాటారం సబ్ డివిజన్ పరిధిలో ప్రైవేట్ హాస్పిటళ్లు రోగులపై వ్యవహరిస్తున్న తీరుపై అక్షర దర్బార్ లో వరుస కథనాలు వెలువడగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనదైన రీతిలో స్పందించారు. ఐదు మండలాలకు సబ్ డివిజన్ కేంద్రంగా ఉన్న కాటారం మండలకేంద్రంలో అర్హత లేని వ్యక్తులు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వాస్తవ పరిస్థితులను అద్దం పట్టేలా అక్షర దర్బార్ తన కథనంలో వ్రాసుకొచ్చింది. అక్షర దర్బార్ కథనానికి స్పందించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్య ఆరోగ్య శాఖ వైద్య విధాన పాలన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారి చేశారు.ఈ నేపథ్యంలో బుధవారం కాటారం మండలకేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటళ్లను తనిఖీ చేసి హడలెత్తించిన తీరు హాట్ టాపిక్ గా మారింది.

కాటారం హాస్పిటళ్ల లో అసలేం జరుగుతుంది..

కాటారం మండలకేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటళ్లు నడుస్తున్న తీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.ఏకంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్శర్మ వచ్చి హాస్పిటళ్ల తీరును మార్చుకోవాలని వార్నింగ్ ఇవ్వడంతో అసలు హాస్పిటళ్ల లో ఇన్నాళ్లుగా ఏం జరుగుతుందోనన్న అనుమానాలు కాటారం ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కొన్ని హాస్పిటళ్ల లో డాక్టర్గా ఉన్న వ్యక్తులపై కలెక్టర్తో పాటు సంబంధిత అధికారులు అనుమానం వ్యక్తం చేయగా అసలేం జరుగింటుందా అనే కోణంలో చర్చ జరుగుతుంది. మొదట గా ఓ హాస్పిటల్ కు వెళ్లిన వెంటనే సదరు హాస్పిటల్లో నెలకొన్న అపరిశుభ్రత గూర్చి నిర్వాహకుడిని కలెక్టర్ ప్రశ్నించగా రెండు రోజులు నేను లేనని మా స్టాఫ్ నే అంతా చూసుకున్నారని సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదేంటి ఇంతటి నిర్లక్ష్యపు సమాధానాలకు కారణాలు ఏంటని డీఎంహెచ్వో మధుసూధన్ ను వివరణ అడిగనట్లు సమాచారం. కాగా కాటారం ప్రైవేట్ ఆసుపత్రుల వ్యవహార తీరుపై అక్షర దర్బార్ లో వరుస కథనాలు వెలువడగా కాటారం చరిత్రలోనే ఏకంగా ఓ కలెక్టర్ వచ్చి ప్రైవేట్ ఆసుపత్రులని తనిఖీ చేయడం ఇదే మొదటి సారని అందరూ చర్చించుకుంటున్నారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్వో మధుసూదన్, కాటారం పీహెచ్సీ వైద్యాధికారి మంతెన మౌనిక, తహసీల్దార్ నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ కు అభినందనలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ ప్రాంతంలో సామాన్య ప్రజల దీపికై వస్తున్న అక్షర దర్బార్ వార్తా కథనాలకు ఆ ప్రాంత ప్రజలు అభినందనలు చెబుతున్నారు.కాటారం సబ్డివిజన్ మండలాల ప్రాంతాల్లో ప్రజల గొంతుకై అక్షర దర్బార్ నిలుస్తోందని ఇదే స్ట్రాటజీని అక్షర దర్బార్ పత్రిక కొనసాగించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అక్షర దర్బార్ పత్రిక వెలువడిస్తున్న కథనాలను సోషల్ మీడియాలో చదువుతున్న ప్రేక్షకులు ఆ వెనువంటనే స్పందిస్తూ ఫోన్లు , సోషల్ మీడియాల ద్వారా తమ అభినందనలు తెలుపుతున్నారు.

మాట్లాడుతున్న రాణాప్రతాప్ రెడ్డి

బీజేపీలో యువతకు అధిక ప్రాధాన్యం

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షరదర్బార్,నర్సంపేట: రాజకీయాల్లో యువతకి బిజెపి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం నర్సంపేట బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ వడ్డెపల్లి నరసింహ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా బీజేపీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు గౌడ్, వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న, వరంగల్ జిల్లా బిజెపి కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము,కౌన్సిలర్లు జుర్రు రాజు, బోడ గోల్యా నాయక్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహం ఆవిష్కరణ

అక్షర దర్బార్,దుగ్గొండి: దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని గ్రామస్తుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా గ్రామ గౌడ సంఘం పెద్దలు కక్కెర్ల శరత్ గౌడ్ దంపతులు కుండలో సురపానియం ఘటం తీసుకొని రాగా కృషి జాంబవంతులు డప్పు సప్పుళ్లతో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మామునూరి సుమన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నం చిరంజీవి, సంఘ పెద్దలు తాళ్లపెల్లి రమేష్, మామూరి నవీన్, మామునూరి రమేష్, తొగరు విద్యాసాగర్ గౌడ్, బొమ్మగాని రాజబాబు, గద్దమీద రాంబాబు, బొమ్మగాని నరేందర్, బొమ్మగాని లక్ష్మణ్ కుమార్,నాగపురి మల్లయ్య, తొగరు స్వామి పాల్గొన్నారు.

కేటీఆర్ మంచి మనసు

మృతుల కుటుంబానికి రూ.5 లక్షల చెక్ అందజేత

చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది

అక్షర దర్బార్, నర్సంపేట : గత నెల రోజుల క్రితం వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట మండలం 16 చింతల తాండ గ్రామంలో ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన గిరిజన కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకు వచ్చి ఇచ్చిన మాట ప్రకారం కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి మాట నిలబెట్టుకున్నాడు. ప్రేమోన్మాది నాగరాజు దాడిలో తల్లితండ్రులిద్దరూ శ్రీనివాస్, సుగుణ చనిపోవటంతో ఆ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు దీపిక, మదన్ అనాథలయ్యారు. దాడి ఘటనలో ఇద్దరు పిల్లలు కూడా తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం కోలుకున్నారు. పిల్లలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లగా దీపికా, మదన్ చదువు బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. హత్యకు గురైన పిల్లల తల్లి సుగుణ బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తకాగా, పార్టీ తరఫున రూ.5 లక్షలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

వరంగల్ జీసీడీవో ఫ్లోరెన్స్

మాట్లాడుతున్న జీసీడీవో ఫ్లోరెన్స్

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని వరంగల్ జిల్లా(జీసీడీవో) బాలికల అభివృద్ధ అధికారిని ఫ్లోరెన్స్ తెలిపారు. బుధవారం దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయాన్ని స్థానిక మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ తో కలిసి జిల్లా జెండర్ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గురుకుల పరిసరాలను తో పాటు తరగతి గదులను పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి గ్రూప్ లో వసతులపై ఆరా తీశారు. విద్యార్థుల హాజరు పట్టికలతో పాటు ప్రగతి పత్రాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం పై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి మంజుల. సుభాషిని అనూష స్వప్న స్రవంతి, పుష్పనీలా రాధిక, కవిత, స్రవంతి,సరస్వతి బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

భూపాలపల్లి ఓఎస్డీగా బోనాల కిషన్

అక్షర దర్బార్,భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీగా బోనాల కిషన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వారు గతంలో భూపాలపల్లి ఎస్సైగా, కాటారం డీఎస్పీగా పనిచేసిన అనుభవం ఉంది. ఇదే ఏరియాకు అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు...

ఆదర్శ వివాహం జరిపించిన ఏఐటీయూసీ నాయకులు

అక్షర దర్బార్, భూపాలపల్లి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయుసీ యూనియన్ కార్యాలయంలో ఆదర్శ వివాహం జరిపించారు యూనియన్ నాయకులు మరియు సింగరేణి కార్మికులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీకి చెందిన శృతి అనే సింగరేణి ఉద్యోగిని వివాహం మంచిర్యాలకు చెందిన సందీప్ చారి అనే అబ్బాయి తో ఘనంగా జరిపించారు. శృతి వివాహం తల్లిదండ్రులు పట్టించుకోకపోవడంతో వివాహ విషయాన్ని ఏఐటీయుసి యూనియన్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి శృతి పనిచేస్తున్న కేటీకే ఎనిమిదవ గని కార్మికులు మరియు ఏఐటియుసి యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగి చంద్రమౌళి లక్ష్మీ దంపతులు తల్లి దండ్రుల స్థానంలో ఉండి కన్యాదానం చేసి ఘనంగా వివాహం జరిపించి మానవత్వం చాటుకున్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్,దుగ్గొండి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన జనగాం నవీన్ కుటుంబానికి నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్, మల్లెపల్లి, మహ్మదాపురం ఐఎన్టీయూసీ కాకతీయ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ద్యాగం శివాజీ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం అందజేశారు.

జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడిగా రమేష్ గౌడ్

అక్షర దర్బార్,తొర్రూరు: జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు చిర్ర యాకాంతం గౌడ్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని వికాస్ ఉన్నత పాఠశాలలో రాయిపల్లి యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రాయిపెల్లి యాకయ్య, కొండం వసుంధర్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి కుమార్, కోశాధికారిగా ఎద్దు వెంకన్న, ముఖ్య సలహాదారులుగా తండా ప్రభాకర్, చంద్రమౌళి, బ్రహ్మానంద రెడ్డి, పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళ రమేష్, కొండం జనార్దన్, అనుమాండ్ల జ్యోతి, యాకాంబరం, సంయుక్త కార్యదర్శిగా చిరగాని రమేష్, గొడిశాల నగేష్, చీకటి అశోక్, రాము, చెకుముకి కన్వీనర్ గా పులి ముత్తిలింగం సమత, కన్వీనర్ గా రేణుక, పర్యావరణ కన్వీనర్ గా ప్రేమలత, ఆరోగ్య కన్వీనర్ గా అనుపమ, లీగల్ సెల్ కన్వీనర్ గా శ్రీధర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గా గుర్రం వెంకన్న లు ఎన్నికయ్యారు.

బదిలీపై వెళ్తున్న పీఏ శంకర్ కు సన్మానం

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి ఏరియా జీఎం పీఏ శంకర్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనను ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అధ్యక్షతన ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ మాట్లాడుతూ శంకర్ ఇప్పటివరకు భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయం అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. అన్ని విభాగాల అధికారులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి

పీఏ శంకర్ ను సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు, అధికారులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నల్లబెల్లిలో యూరియా దందా

- పురుగు మందులు కొంటేనే యూరియా బస్తాలు.
- ఒక్కో బస్తాపై అదనంగా రూ.50 వసూలు
- లబోదిబో అంటున్న రైతన్నలు
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం
- బయో మందులకు అడ్డాగా నల్లబెల్లి
- నకిలీ పురుగు మందుల తో తీవ్రంగా నష్టపతున్నా రైతాంగం
- బోగస్ కంపెనీల పేరుతో రైతులను నిలువు దోపిడి

అక్షర దర్బార్ నల్లబెల్లి: నల్లబెల్లి మండలంలో యూరియా బస్తాల దందా జోరుగా సాగుతోంది.ఫర్టిలైజర్ యజమానులు రైతులను నిలువు దోపిడి చేస్తూ ఒక్కో బస్తా పై అదనంగా రూ.50 నుంచి రూ. 70 వరకు వసూలు చేస్తున్నారు.ఇదెందని అడిగిన రైతులకు బస్తాలు ఇవ్వకుండా బెదిరింపులకు దిగుతున్నారు.యూరియా బస్తాలు కొనాలంటే తప్పనిసరిగా బయో మందులను విక్రయించాలని రైతులను సూచిస్తున్నారు.ఇప్పటికే యూరియా లభించక రైతులు ఇబ్బంది పడుతుంటే ఫర్టిలైజర్ యజమానులు నిర్వహకంతో

రైతులు గగ్గోలు పడుతున్నారు

నకిలీ పురుగు మందుల వ్యాపారానికి నల్లబెల్లి మండలం అడ్డాగా మారింది. వేల రూపాయలు వెచ్చించి పురుగు మందులు కొనుగోలు చేస్తున్న రైతులు తెగుళ్లు తగ్గకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. ఎరువుల ధరలు విపరీతంగా పెరగడంతో అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులను నకిలీ పురుగు మందులు మరింత అఘాతంలోకి నెడుతున్నాయి. నాణ్యమైన మందులు కాకుండా ఎక్కువ శాతం లాభాలు వచ్చే వాటిని ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులకు మాయమాటలు చెప్పి విక్రయిస్తున్నారు. అంతే కాకుండా వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు రైతులకు తెగుళ్లపై అవగాన కల్పించి ఏ మందులు పిచికారీ చేయాలో తెలుపలే ని పరిస్తితి నెలకొన్నది. దీంతో రైతులు ఫర్టిలైజర్ దుకాణ యజమాని చెప్పిన మందులను తీసుకెళ్లడంతో తెగుళ్లు అలాగే ఉంటున్నాయి. చివరికి రైతు జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. మండల పరిధిలో వరి పంటలతో పాటు పత్తి,మిర్చి సాగు చేస్తున్నారు. రైతులు ఎక్కువగా చీడ పీడలు ఆశిస్తే నేరుగా పురుగుమందుల దుకాణానికి వెళ్లి వారు చెప్పిన మందునే కొనుగోలు చేస్తున్నారు. వరి, పత్తి,మిర్చి పంటలకు ప్రధానంగా వేరుకుళ్ళు, ఆకుమచ్చ, ఆకు ముడత, తెల్లమచ్చ, తెల్లదోమ, లద్దెపురుగు, రసం పీల్చే పురుగు, ఎండు తెగుళ్లు సోకుతాయి. కానీ నకిలీ మందుల కారణంగా చీడపీడలు తగ్గకపోవడంతో రైతులు ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తోంది.

బయో మందులకు అడ్డా నల్లబెల్లి

బయో కెమికల్స్ పేరుతో రైతులను మరింత మోసానికి గురి చేస్తున్నారు. బయో కెమికల్స్‌ను ఎక్కువగా పండ్ల తోటలకు ఎంతో ఉపయోగకరమని ఇటీవల ప్రచారం జోరుగా సాగింది. దీంతో వాటిని రైతులు విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నారు. రైతుల ఆలోచనలను ఆసరాగా చేసుకున్న కొంత మంది నకిలీ బయోకెమికల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్నారు. దీనికి సంబంధించి ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులను సమాచారం అడుగాగ మా ఇష్టం మేము అలాగే అమ్ముతం మీకెందుకు చెప్పాలి ఇదంతా మా పై సార్లకు తెలుసు .మాకు ఎక్కువగా ఆదాయం వచ్చే మందులను అమ్ముతాం. మీరు విలేకరి అయినంత మాత్రాన మీకు చెప్పాలా.అంతా మాకు నచ్చినట్టు చేస్తాం. మీరు ఎవరికైనా పిర్యాదు చేసుకోండి.

కంపెనీ పేర్లతోనే మోసం

వరి, పత్తి,మిర్చి పంటలకు సోకే తెగుళ్ల నివారణకు ఎక్కువగా మోనోఎస్ఫేట్, ఫ్రైడ్, కాన్ఫిడార్, ట్రైజోపాస్, ప్రోగ్నోఫాన్, క్లోరిఫైరీఫాస్, ఫోరేట్ గుళికలు, ఫోర్‌జీ, త్రిజీ గుళికలు, పాస్పామిడాన్‌లు ఉపయోగిస్తారు. ఆయా కంపెనీల పేర్లతోనే రైతులు గుర్తించలేని విధంగా తయారు చేసి నకిలీ మందులను అంటగడుతున్నారు. నకిలీ మందును విక్రయించినట్లుగా గుర్తించి రైతు,దీంతో నకిలీ మందుల విక్రయం వెలుగులోకి వచ్చింది. బ్యాచ్ నంబర్లు లేకుండా ఇష్టానుసారంగా మందులు విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

రేపు డయల్ యువర్ డీఎం

అక్షరదర్బార్, వరంగల్: నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టిసి డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట,వేలేరు,ఐనవోలు,పర్వతగిరి,సంగెం,ఖిలా వరంగల్,హనుమకొండ హసన్ పర్తి,కమలాపూర్,వరంగల్,హనుమకొండ, కాజీపేట మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధికి, వారి సౌకర్యవంతమైన ప్రయాణం కొరకు తమ సూచనలను, సలహాలను అందించాలని కోరారు.ఇందుకొరకు గురువారం ఉదయం11-12గంటల వరకు 9959226049కు ఫోన్ చేయాలని డిఎం తెలిపారు.

రేపు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని గురువారం ప్రారంభించినట్లు మండల అధ్యక్షుడు భానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

మాట్లాడుతున్న డీఎస్పీ సురేష్

శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

తొర్రూరు డీఎస్పీ సురేష్

అక్షర దర్బార్,తొర్రూరు: ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని తొర్రూరు డీఎస్పీ సురేష్ అన్నారు. ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండుగల దృష్ట్యా బుధవారం తొర్రూరు సర్కిల్ పరిధిలోని తొర్రూరు, దంతాలపల్లి, నెల్లికుదురు, నరసింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ పెద్దలు, మత పెద్దలు, నాయకులతో డీఎస్పీ సురేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. సామాజిక మధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ జగదీష్, ఎస్సైలు ఉపేందర్, రాంజీ నాయక్, రమేష్ బాబు, రాజు, సురేష్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో యువతకి ప్రాధాన్యం

వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షరదర్బార్,నర్సంపేట: రాజకీయాల్లో యువతకి బిజెపి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం నర్సంపేట బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ వడ్డెపల్లి నరసింహా రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా బీజేపీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు గౌడ్, వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న, వరంగల్ జిల్లా బిజెపి కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము,కౌన్సిలర్లు జుర్రు రాజు, బోడ గోల్యా నాయక్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా రథయాత్ర

అక్షర దర్బార్,మహాదేవపూర్: శ్రీ కృష్ణాష్టమి మరుసటి రోజు మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి శ్రీకృష్ణ రథయాత్ర బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి, మహాదేవపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఆలయం బయలుదేరిన శ్రీకృష్ణ రథయాత్రకు ఊరు వాడలోని అందరూ మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆనవాయితీగా వస్తున్న ప్రతి సంవత్సరంలో లాగే ఈ సంవత్సరం సైతం మందరగిరి ఆలయం నుండి శ్రీకృష్ణునికి స్వాగతం పలికి పూజలు చేశారు.

ఊరేగింపుగా వెళ్తున్న రథయాత్ర

ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు

రవి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్,కేసముద్రం: మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కల్పగురి రవి (42) ఇటివలే గుండెపోటుతో మరణించారు.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రవి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు.అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన రవికి జిల్లాలోని ఉపాధి హామీ ఉద్యోగులు ఏపీవోలు,ఈసీలు,టిఏలు,సివో లు,మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి 33600 రుపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఏపీవో ప్రదీప్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర జేఏసీ నాయకులు మంచాల కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్లు నానాబాల రమేష్,దొండ శ్రీనివాస్,బానోత్ రమేష్ పాల్గొన్నారు.

ఓరుగల్లు మరింత అభివృద్ధి చెందాలి

- జిల్లా పర్యటన తనకెంతో సంతోషం కలిగించింది
- తెలంగాణ ప్రభుత్వ పథకాలు భేష్..
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమావేశం
- అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన కలెక్టర్లు..
- కవులు, కళాకారులు, ప్రముఖులతో భేటీ
- 40 మంది వివిధ రంగాల నిష్ణాతులతో చర్చగోష్టి
- చారిత్రక ఆలయాల సందర్శించిన గవర్నర్

అక్షరదర్బార్, హనుమకొండ : వరంగల్ చారిత్రక వారసత్వ నగరం అని, కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా ఈ నగరానికి ఘనమైన చరిత్ర ఉన్నదని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాకు సంబంధించి విద్య, వైద్య ఆరోగ్య, ఎంజీఎం ఆసుపత్రి, మహిళ, శిశు సంక్షేమశాఖ ఐసీడీఎస్, వ్యవసాయ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, ఇతర శాఖలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు. హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతిపాదిక కూరగాయల మార్కెట్, విపత్తుల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, బయో మైనింగ్ ప్లాంట్, కాళోజీ కళాక్షేత్రం తదితర అంశాలతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, తదితర శాఖల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగంలోనూ జిల్లా ముందుండాలన్నారు. రైతుల ప్రయోజనం కోసం పీఎం కుసుమ్ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినదని, ఈ పథకం ద్వారా సౌర విద్యుత్తును వినియోగించుకొనేలా అధికారులు రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధిస్తుండటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం నగరంలోని పలు చారిత్రక ఆలయాలను గవర్నర్ సందర్శించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మాట్లాడుతున్న గవర్నర్

సంక్షేమ పథకాలు భేష్..

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుందని గవర్నర్ కితాబిచ్చారు. మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవడం చాలా సంతోషకరమన్నారు. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి లో ముందంజలో ఉండడం హర్షణీయమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. వరంగల్ పర్యటన తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు. జాతీయ గీతాలాపన అనంతరం సమావేశం ముగిసింది.

కవులు, కళాకారులు, క్రీడాకారులతో సమావేశం

హనుమకొండ కలెక్టరేట్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన వివిధ రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశమయ్యారు. 40 మంది వివిధ రంగాల నిష్ణాతులతో చర్చగోష్టి జరిపారు. అనంతరం వారితో కలిసి గవర్నర్ భోజనం చేశారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, మండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర

కళాకారులతో సమావేశమైన గవర్నర్

వెంకటేశం, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, తీన్మార్ మల్లన్న, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ అడ్మిషన్లకు హైకోర్టు బ్రేక్

- కొత్తగా ఏర్పడే ఖాళీలను పాత నోటిఫికేషన్ లో భర్తీ చేయొద్దంటూ స్టే..
- తదుపరి తీర్పు వచ్చే వరకు కేయూలో ప్రవేశాలు చేపట్టొద్దంటూ తీర్పు

అక్షరదర్బార్, హన్మకొండ: కాకతీయ యూనివర్సిటీలో 2021-22 నోటిఫికేషన్ ద్వారా రెండవ ఫేస్, మూడవ ఫేస్‌లో చేపట్టబోయే పీహెచ్‌డీ అడ్మిషన్లకు బ్రేక్ పడింది. గత ఏడాదిలో విద్యార్థి సంఘాలు పీహెచ్‌డీ అడ్మిషన్లలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఇంజినీరింగ్, ఫార్మసీ విభాగాల్లో సీట్లు అమ్ముకున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. విద్యార్థులు దీక్షలు చేస్తున్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పట్లో విద్యార్థుల దీక్షకు సంఘీభావం తెలపడానికి కేయూకి వచ్చి విద్యార్థులకు న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. ఆ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరవాత అడ్మిశన్లపై విచారణ కమిటీ వేశారు. కేటగిరీ - 1లో ఖాళీగా వున్న సీట్లను కేటగిరీ - 2కు మార్చి అడ్మిషన్లు చేయాలని విచారణ కమిటీ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం స్టేట్ కౌన్సిల్ కూడా ఉత్తర్వులు జారీ చేసింది. కానీ యూనివర్సిటీ అధికారులు మాత్రం ఒకడుగు ముందుకు వేసి నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేసేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం మార్చి 2024 వరకు ఏర్పడిన ఖాళీలను కూడా 2021-22 నోటిఫికేషన్ లో నింపేట్లు పావులు కదిపారు. చివరకు ఇన్చార్జి వీసీ వాకాటి కరుణను కూడా తప్పుదోవ పట్టించి తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. ఈనేపథ్యంలో పీహెచ్‌డీ కేటగిరీ - 1 లో ఖాళీగా వున్న సీట్లను కేటగిరీ - 2 కు మారుస్తూ ఇటీవల హైదరాబాద్ లో జరిగిన 150 వ కేయూ పాలక మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా 2024 31 మార్చి వరకు ఏర్పడిన ఖాళీలను కూడా 2021-22 నోటిఫికేషన్ ద్వారా మెరిట్ ప్రకారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. 2021-22 నోటిఫికేషన్ లో ఖాళీల సంఖ్యను పేర్కొని వాటితో పాటు మార్చి 2024 వరకు వున్న ఖాళీలను ఏ విధంగా పాత నోటిఫికేషన్ లో వున్న మెరిట్ లిస్ట్ వారికి కేటాయిస్తారని కొందరు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. నోటిఫికేషన్ తర్వాత ఏర్పడే ఖాళీలను కొత్త నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కొత్త గా ఏర్పడే ఖాళీలను పాత నోటిఫికేషన్ లో భర్తీ చేయడం నిబంధనలకు విరుద్ధం అని పిటిషనర్ తరపు న్యా యవాది వాదించారు. కౌంటర్ దాఖలు చేయడానికి వా రం రోజులు గడువు కావాలని కేయూ స్టాండింగ్ కౌ న్సిల్ వాదించగా, వారం రోజులు మిగితా సీట్లను భర్తీ చేయడానికా అని ధర్మాసనం ప్రశ్నించినట్లు తెలిసింది. వాదనలు విన్న హైకోర్టు పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేయాలని తరువాతి తీర్పు వెలువడేంత వరకు ఎటువంటి అడ్మిషన్లను చేయవద్దని జస్టిస్ వినోద్ కుమార్ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.

నో కాంప్రమైజ్..

- కూల్చివేతలపై వెనక్కి తగ్గేది లేదు
- హైదరాబాద్ వరకే హైడ్రా పరిమితం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

అక్షరదర్బార్, హైదరాబాద్: హైడ్రాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని స్పష్టం చేశారు. ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు. కవిత బెయిల్ గురించి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ - బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు. హైడ్రా హైదరాబాద్ కే పరిమితం అవుతుందని రేవంత్ క్లారిటీ ఇచ్చారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. తొలి కూల్చివేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచి అని వివరించారు. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారన్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని చెప్పారు.

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం..

- భూమిపూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- విగ్రహం ఏర్పాటుకు గత పాలకులకు మనసు రాలేదని విమర్శ
- డిసెంబర్ 9న ప్రారంభోత్సవం జరుపుకోబోతున్నామంటూ వ్యాఖ్య

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారన్న ఆయన 2014 లో తెలంగాణ ఏర్పాటు కల సాకారమైందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు గత పాలకులకు మనసు రాలేదని విమర్శించారు. విగ్రహ ఏర్పాటును తెరమరుగు చేశారని మండిపడ్డారు. తామే తెలంగాణ అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో నిర్మించామని, ప్రపంచానికే ఆదర్శంగా నిలబడ్డామని చెప్పారు కానీ తెలంగాణ తల్లిని మరిచారని పేర్కొన్నారు. ప్రగతి భవన్‌లో గడి నిర్మించుకుని పోలీసు పహారా పెట్టారని ధ్వజమెత్తారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై జూన్ 2న ప్రకటించా. తెలంగాణ ఏర్పాటుకు డిసెంబర్ 9 పునాదిరాయిగా మారింది. తెలంగాణ ప్రజలకు డిసెంబర్ 9 పండుగ రోజు. సోనియాగాంధీ పుట్టినరోజు.. అదే రోజు తెలంగాణ తల్లి విగ్రహ ప్రారంభోత్సవం జరుపుకోబోతున్నాం అని రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.